రైస్‌మిల్లుల తనిఖీ

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని పెద్దతామరపల్లిలో ఉన్న వినాయక, పెద్దలవ్నిపల్లిలోని అన్నపూర్ణ మోడరన్ రైస్‌మిల్లులను జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శనివారం తనిఖీ చేశారు. ఈ మేరకు మిల్లుల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రతి గింజా కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో రైతులకు డబ్బులు జమ చేయాలన్నారు. ఈయన వెంట పలాస ఆర్‌డిఒ జి.వెంకటేష్, తహశీల్దార్ పి.సోమేశ్వరరావు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రోగ్రెస్

- విద్యా ప్రమాణాల పెంపునకు కార్డుల జారీ
- తల్లిదండ్రుల సంతకాలు తప్పనిసరి
- ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఉత్తీర్ణత, హాజరు నమోదు



GOVERNMENT OF ANDHRA PRADESH
SCHOOL EDUCATION DEPARTMENT
STUDENT PROGRESS REPORT CARD 2023-24

STUDENT'S PROFILE | ADMN NO
NAME
FATHER'S/MOTHER'S NAME
CLASS | SECTION
ATTENDANCE | No. of Days Present | Total Working Days

ACADEMIC PROGRESS REPORT

S. No	SUBJECT	FORMATIVE ASSESSMENTS FA1	FA2	FA3	FA4	SUMMATIVE ASSESSMENTS SA1	SA2		TOTAL	GRADE	
1	TELUGU										
2	ENGLISH										
3	MATHS										
4	EVS										
	TOTAL										

In words

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు, అధిక ఉత్తీర్ణత శాతం సాధించడానికి వీలుగా ప్రభుత్వం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను ఉత్తీర్ణత నమోదు, హాజరు నమోదు తప్పని సరిచేసింది. ఈ కార్డులపై తల్లిదండ్రుల సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు తప్పని సరి చేస్తూ... ఇంటర్మీడియట్ బోర్డు సర్కులర్ విడుదల చేసింది. జిల్లాలో 38 ప్రభుత్వ జూనియర్, ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సుమారుగా 9 వేల మంది ఉన్నారు. గత కొంతకాలంగా ప్రయివేటు కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండటం, ప్రభుత్వ కళాశాలల్లో తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి పెట్టింది. అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించి మార్కుల వివరాలు ప్రోగ్రెస్ కార్డుల్లో నమోదు చేసేలా కసరత్తు చేస్తున్నారు. వాటిని విద్యార్థులు తల్లిదండ్రులకు చూపించి వారితో సంతకాలు చేయించి కళాశాలకు తెచ్చేలా ప్రణాళిక జరుగుతోంది. ఇంటర్లో నెలకు ఒకటి చొప్పున నాలుగు యూనిట్ టెస్టు, ఒక త్రైమాసిక, అర్ధ సంవత్సర పరీక్షలతో పాటు.. ప్రీ ఫైనల్ పరీక్షలు రెండుసార్లు నిర్వహిస్తారు. ఏడాదిలో జరిగే 8 పరీక్షల వివరాలు ఈ కార్డులో నమోదు చేస్తారు. వృత్తి విద్యా కోర్సులు చదివే వారికి తెల్ల రంగు, జనరల్ ప్రథమ సంవత్సరం చదివే వారికి లేత పసుపు రంగు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు లేత నీలం రంగుల్లో కార్డులు ముద్రిస్తున్నారు. దానితో పాటు ఎన్ని రోజులు కళాశాలకు వస్తున్నారు అనే వివరాలూ ఇందులో నమోదవుతాయి.

పరీక్ష జరిగిన తర్వాత ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు అందజేస్తారు. వాటిపై తల్లిదండ్రుల నుంచి సంతకాలు చేయించే బాధ్యత విద్యార్థులకే అప్పగిస్తారు. కళాశాలలో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థి వివరాల ఈ కార్డుల ద్వారా చర్చకు వస్తాయి. రెండు దశాబ్దాలకు పూర్వం పాఠశాల విద్యార్థులకు ఈ విధానం అమలులో ఉండేది. ఈ విధానాన్ని తిరిగి ప్రభుత్వం కళాశాలల్లో ప్రవేశపెట్టింది.

విద్యార్థికి ప్రోగ్రెస్ అవసరం

ప్రోగ్రెస్ కార్డు విధానం వల్ల విద్యా ర్థుల్లో మం చి మార్పు లు వస్తాయి. తల్లిదండ్రులు ప్రతి నెలా తమ పిల్లల చదువు తీరుతెన్నులు తెలుసుకోవచ్చు. మార్కులను బట్టి అధ్యాపకులకూ విద్యార్థిపై ఓ స్పష్టత వస్తుంది. కచ్చితమైన మార్కులు, హాజరుశాతం పూర్తి వివరాలతో ఇస్తాం.

– ఎస్.తవిటినాయుడు,
జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి

బలవంతపు భూసేకరణపై ఉద్యమం

సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎయిర్‌పోర్టు నిర్మాణం పేరిట బలవంతపు భూసేకరణకు ప్రభుత్వం సిద్ధపడుతోందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యుడు కె.మోహనరావులు విమర్శించారు. రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరిస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. నగరంలోని ఇందిరా నగర్‌లో ఉన్న సిపిఎం జిల్లా కార్యాలయంలో కార్యదర్శివర్గ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్రతీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టబెడితే సహించేదిలేదని హెచ్చరించారు. గతంలో అభివృద్ధి పేరుతో ఈస్ట్‌కోస్టు థర్మల్ పవర్ ప్లాంట్‌కు 2020 ఎకరాల భూమిని కేటాయిస్తే ఆ భూములు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.కోట్లు రుణాలు పొందారని అన్నారు. జీడి, కొబ్బరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తిదారులకు లీటరుకు రూ.3 నుంచి 5 వరకు ధర తగ్గించి కొనుగోలు చేయడంతో రైతులు నష్ట పోతున్నారని, తగ్గించిన పాల ధరను యథాస్థితిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని సముద్ర తీరాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ ఎయిర్‌పోర్టు నిర్మాణం పేరిట బలవంతపు భూసేకరణకు సిద్ధపడుతోందని, రైతుల నుంచి బలవంతంగా భూమి సేకరిస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. గతంలో అభివృద్ధి పేరుతో ఈస్ట్‌కోస్టు థర్మల్ పవర్ ప్లాంట్‌కు 2020 ఎకరాల భూమిని కేటాయిస్తే ఆ భూములు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.కోట్లు రుణాలు పొందారని అన్నారు. డబ్బులు తీసుకున్న తర్వాత దివాలా తీశామని నమ్మబలికి పిటిషన్ వేశారని పేర్కొన్నారు.

తర్వాత గ్యారంటీ ఇచ్చిన ప్రభుత్వం ఆ భూములను సమీర్‌పేట లాజిస్టిక్ కంపెనీకి వేలం ద్వారా కారు చౌకగా కట్టబెట్టారని విమర్శించారు. ప్రజల ఆస్తిని కార్పొరేట్ల ఆస్తిగా మార్చేకునేం దుకు ప్రభుత్వం వీలు కల్పిస్తోందన్నా రు. దీనివల్ల ప్రజల జీవన విధానం ధ్వంసమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాను వ్యవసాయ రంగంలో అభివృద్ధి చేసి భూములను సస్యశ్యామలంగా మార్చడానికి రెండు పంటలకు సరిపడా సాగునీరందించడానికి వంశధార ప్రాజెక్టును ఆధునికీకరించాలన్నారు. అందుకోసం ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించి ఇచ్ఛాపురం వరకు గల శివారు భూములకు సాగునీరందించాలన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారు. జిల్లా వ్యాప్తంగా దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న గోవిందరావు

మధురానుభూతిగా మెగా పేరెంట్స్ డే

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

పండగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా, మధుర స్మృతిలా నిలిచిపోయేలా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మంత్రి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు స్కూల్ ఆవరణలో ఉన్న సరస్వతి దేవి, జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. తొలుత విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను పరిశీలించారు. భవిష్యత్‌లో ఏమవ్వాలని అనుకుంటున్నారో విద్యార్థులను అడిగి తెలుకొని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్య ప్రదర్శలను అలరించాయి. సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. అలాగే బాల్యవివాహాల నివారణపై తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లితండ్రులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. తల్లితండ్రులు విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. తెలివితేటలు, విద్యను ఎవ్వరూ తీసుకోలేరని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తొలి ప్రాధాన్యతను విద్యకు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి 16,700 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతుందని తెలిపారు.

విద్యార్థులు విద్యాప్రమణాలు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ... ఉండాలన్నారు. ప్రతి పేదవాడూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలనే లక్ష్యంతోనే నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించార న్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల ఆశయాలను అమలులోకి తేవాలంటే తల్లిదండ్రులు భాగస్వామ్యం తప్పనిసరి అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులను అందజేశారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, మండల ప్రత్యేక అధికారి గడేమ్మ, వైశ్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, కళ్లి నాగయ్య రెడ్డి, లక్ష్మణ రెడ్డి, కింజరాపు హరిప్రసాద్, వెల్లమల కామేశ్వరరావు, బోయన రమేష్, బోయన గోవిందరాజులు, ఎస్ఎంసి చైర్మన్ బోయిన వెంకటరమణ, మాజీ ఎంపిపి వెలమల విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

తల్లికి వందనం అందని ద్రాక్షే

ప్రజాశక్తి- ఆమదాలవలస

తల్లికి వందనం పథకం అందని ద్రాక్షేనని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో పట్టణంలోని లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాల రావికంటి పేట ప్రాథమిక పాఠశాలలలో తల్లికి వందనం ఎగనామంపై విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీశారన్నారు. పాఠశాలల అభివృద్ధిపై జగన్ ప్రభుత్వం మినహాయించి చంద్రబాబు పాలనలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని దుయ్యబట్టారు. ప్రభుత్వం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విద్యా సంబంధిత పథకాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదారి పట్టించడానికేనని అన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు వంటి విప్లవాత్మక మార్పులు జగన్మోహన్ రెడ్డి హయాంలోనే చోటు చేసుకున్నాయని, ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం ముందడుగు వేయకపోతే భవిష్యత్‌లో పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగానే మిగులుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత ప్రభుత్వ విజయాలను కొనసాగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రవికుమార్

మండల సమావేశం రసాభాస

34 మంది సర్పంచ్‌లు, ఎంపిటిసిల వాకౌట్

ప్రజాశక్తి- పాతపట్నం

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొర సావిత్రమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సమావేశం రసాభాసగా సాగింది. ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ మంచు కరుణాకరరావు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభల కు, పల్లెపండగ కార్యక్రమాలకు ఆహ్వానం పలకడం లేదని సర్పంచ్‌లకు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకెళ్లారు. శిలాఫలకాలపై పేర్లు కూడా రావడం లేదని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లు అధికారులకు కనిపించడం లేదా? అని సభ్యులు కొండాల ఎరకయ్య, జక్కర ఉమ, అర్జునరావు, చిన్నారావు, ఎం.అప్పలనాయుడు ప్రశ్నించారు. పల్లెపండగలో ఎంపిపి దొర సావిత్రమ్మ పేరు లేదని, అప్పటికప్పుడు తెల్లకాగితంపై రాసి అందించారని, ఎంతవరకు సబబని మండిపడ్డారు. రైతు సేవా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం విఫలమైందన్నారు. గ్రామాల్లోని రైతుల నుంచి ఎంతవరకు ధాన్యం కొనుగోలు చేశారో వ్యవసాయాధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిని నిరసిస్తూ... 34 మంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సభ నుంచి వాకౌట్ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రకుమారి, సభ్యులు అమర ఉష, సవిరిగాన శ్రీనివాసరావు, ఏనుగుతల సూర్యం, తూలుగు ప్రవీణ్ కుమార్, శీర్ల జోగారావు పాల్గొన్నారు.

వాకౌట్ చేస్తున్న సభ్యులు

సాయుధ దళాల సంక్షేమానికి తోడ్పాటు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం అర్బన్ : దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు ప్రాణాలు సైతం పణంగా పెట్టి నిరంతరాయంగా శ్రమిస్తున్న సాయుధ దళాల సైనికుల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తానని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన నగరంలో సాయుధ దళం జెండా దినోత్సవాన్ని నిర్వహించి ఫ్లాగ్‌డే విరాళాలను శనివారం సేకరించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ప్రారంభించి తనవంతుగా విరళాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైనిక దళాలకు కృతజ్ఞతలు తెలిపేందుకు దేశానికి సేవ చేస్తూ మృతి చెందిన వారిని స్మరించుకునేందుకు సాయుధ దళం ఫ్లాగ్ డే నిర్వహించారని అన్నారు. జిల్లాలోని ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు దేశభక్తిని చాటుతూ ఫ్లాగ్ డే విరాళాలను అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి కె.శైలజ, ఎన్‌సిసి కేడెట్లు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

నిర్మానుష్య ప్రదేశాల్లో డ్రోన్ల నిఘా

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాల్లో డ్రోన్లు నిఘా ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డు కట్టువేస్తున్న ఎస్‌పి కె.వి.మహేశ్వరరావు శనివారం తెలిపారు. డ్రోన్ నిఘా పెట్టి గంజాయి వినియోగం, పేకాట శిబిరాలు, బహిరింగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించి వారిపై నిఘా పెట్టామన్నారు. నిర్మానుష్యమైన ప్రదేశాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు, అసాంఘిక కార్యకలాపాలు నేరాలకు పాల్పడిన వారు పట్టుబడితే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ఎస్‌పిని కలిసి సుడా చైర్మన్

ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కొరిగాన రవి కుమార్ ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్‌ను ఎస్‌పి అభినందించారు. అనంతరం ఎస్‌పికి రవికుమార్ దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం డిఎస్‌సి సిహెచ్.వివేకానంద పాల్గొన్నారు.

నేడు ఎన్‌ఎంఎస్‌ఎస్ పరీక్ష

టెక్కలి : జాతీయ ఉపకార వేతనం అర్హత పొందేందుకు ఆదివారం ఎన్‌ఎంఎస్‌ఎస్ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. ఎంపికైన అభ్యర్థుల విద్యాభివృద్ధికి ఐదేళ్ల వరకు ఉపకారవేతనం కేంద్ర ప్రభుత్వం నుంచి లభిస్తుంది. ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ లోపలకు అర గంట ముందుగా చేరుకోవాలి. టెక్కలి పట్టణంలోని ఇన్‌పేంట్, ఆర్‌సిఎం, రవీంద్రభారతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, మహాత్మా జ్యోతీభాపూలే, బాలికల గురుకుల పాఠశాల కలుపుకుని ఏడు సెంటర్లు కేటాయించారు. టెక్కలి డివిజన్ విద్యాశాఖ పరిధిలోని 9 మండలాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారు. 14,022 మంది హాజరుకానున్నారు.

భారాలే అమలు... హామీలు వాయిదా

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు వారు చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కుతున్న వైనం ఒక్కొక్క రూపంలో కనిపిస్తోంది. అందుకు విద్యుత్ ఛార్జీల పెంపే ఒక దృష్టాంతం. వైసిపి ప్రభుత్వం అన్ని ధరలను పెంచింది. జనంపై బాదుడే బాదుడు... తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల పెంచబోమని, అవసరమయితే తగ్గిస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా పలాస బహిరంగ సభతో పాటు చాలాచోట్ల ఇదే అంశాన్ని ప్రస్తావించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు అప్పటికే ఆ ప్రభుత్వంపై విసిగివేశారిపోయారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలనే ప్రచారం అంశంగా చేసుకున్న బాబు అనేక సభల్లో పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామంటూ హామీ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయనే బాబు మాటలపై ఎవరికీ నమ్మకం లేకపోయినా కనీసం ఇక నుంచైనా పెరగకుండా ఉంటాయని అంతా భావించారు. అంతలోనే ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.6072.86 కోట్ల భారాన్ని విధిస్తూ... కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లాకు సంబంధించి ఆ భారం ఏడాదికి రూ.50 నుంచి రూ.60 కోట్ల వరకు భారం ఉంటుందని ఒక అంచనాగా ఉంది. విద్యుత్ ఛార్జీల పెంపు ఈ నెల నుంచే అమల్లోకి రావడంతో డిసెంబరు నెల బిల్లులో ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజి కాస్ట్ అడ్జెస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిపిసిఎ-1) పేరుతో వడ్డన మొదలు పెట్టారు. వచ్చే ఏడాది జనవరి వరకు విద్యుత్ ఛార్జీల వాయింపు ఉంటుంది. ఇప్పటికే 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎఫ్‌పిపిపిసిఎ-2 ఛార్జీలను వసూలు చేస్తున్నారు. తాజాగా పెంచిన ఛార్జీలతో కలిపి ఇస్తున బిల్లులు చూసి వినియోగదారులు మండిపడుతున్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుతో సాధారణంగానే జనంలో వ్యతిరేకత వస్తుందని భావించిన కూటమి ప్రభుత్వం దానిని గత ప్రభుత్వంపై నెట్టేసే ప్రయత్నాలు మొదలు పెట్టింది. వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడుతోందని మొసలికన్నీరు కార్చడం మొదలు పెట్టింది. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలు వైసిపి హయాంలోనే జరిగాయంటూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సెలవిచ్చారు. వైసిపి హయాంలో జరిగిన అన్ని అంశాలను తిరగదోడు తున్న టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపే ప్రతిపాదనలను ఎందుకు తిరస్కరించలేదో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చక పోగా విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజల నుంచే డబ్బులను రాబట్టుకో వాలని చూస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైంది. గతేడాది ఇదే సమయానికి రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, కాపునేస్తం వంటి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా సాయం అందుకున్న వివిధ తరగతులు కూటమి ప్రభుత్వం వాటిని ఎప్పుడు ప్రకటిస్తుందా? అని చూస్తున్నారు. ఇప్పుడు ఆ సంక్షేమ పథకాలు అందించకపోగా, విద్యుత్ ఛార్జీలను పెంచి వారిపై భారం మోపడంపై వారిలో క్రమేణా అసహనం పెరుగుతోంది.

ప్రజలకు అందించాల్సి సంక్షేమ పథకాలను పక్కన పెట్టి టిడిపి కూటమి ప్రభుత్వం వారికి కావాల్సిన అనేక రకాల కార్యక్రమాలను ఒకొక్కటిగా చేసుకుంటూ వెళ్తుండటం మనం చూస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నెల రోజుల వ్యవధిలో అనేక రకాల నామనేటెడ్ పోస్టులను భర్తీ చేసి నాయకులను, శ్రేణులను సంతృప్తిపరిచింది. టిడిపి నాయకులు అప్పుడెప్పుడో చేసిన నీరు-చెట్టు పనులకు బిల్లులను చెల్లిస్తోంది. కార్యకర్తలను ఆర్థిక వనరులను కల్పించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం దుకాణాలను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టింది. ఇప్పుడు తాజాగా సాగునీటి సంఘాలకు ఎన్నికల పేరుతో మరికొంత మంది గ్రామస్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలకు పదవులను కట్టబెట్టి, కొన్నిరకాల కాంట్రాక్టు పనులను అప్పగించేందుకు సిద్ధమవుతోంది. ప్రజలకు సంబంధించి ఇప్పటివరకు ఒక్క పథకం సక్రమంగా అమలు చేసిన పరిస్థితి లేదు. దీపం-2 పథకం కింద ఎంత మందికి ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చారో? ప్రభుత్వమే లెక్కలు చెప్పలేకపోతోంది. సామాజిక పింఛన్ల మొత్తాన్ని కొద్దిపాటి పెంచి వాటినే గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. డిఎస్‌సి ఈ ఏడాది తొలి సంతకం చేసి, వచ్చే ఏడాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లింది. ఉపాధ్యాయులు లేకుండానే ఈ విద్యా సంవత్సరాన్ని గడిపేయాలని కూటమి ప్రభుత్వం అనుకున్నట్లుగా ఉంది. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక అరకొర బోధనతోనే ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులను పరీక్షలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఒక ఏడాది పాటు జీతాలు మిగులుతాయనే లెక్కలే తప్ప విద్యార్థుల భవిష్యత్‌ను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు. మరోవైపు టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాడు-నేడు పనులు ఉన్న పళంగా ఆగిపోయాయి. పాఠశాల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ అంశాలను పక్కన పెట్టిన తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశమంటూ ఒక హడావుడి కార్యక్రమానికి తెరతీసింది. ఆత్మీయ సమావేశానికి 40 రకాల ప్రశ్నలను ప్రభుత్వమే సిద్ధం చేసినా అవి ఎక్కడా చర్చించిన దాఖలేవు. అంతా ప్రజాప్రతినిధులు, నేతల ప్రసంగాలతోనే సాగింది. కూటమి ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా రంగంలో సమూలమార్పులు తెస్తున్నారంటూ పొగడ్తలకే సమయమంతా సరిపోయింది. సమావేశంలో అన్ని చెప్పి తల్లికి వందనం ఎప్పుడు అమలు చేస్తారో మాత్రం చెప్పలేదు. ప్రజల నెత్తిన భారాలు మోపే నిర్ణయాలను తక్షణమే అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం, ఖర్చుతో కూడుకున్న పథకాలను ఎప్పుడు అమలు చేస్తారో? మాత్రం చెప్పలేదు. బహుశా కూటమి ప్రభుత్వ ప్రత్యేక అదేనేమో అంటూ అంతా సైటైర్లు వేస్తున్నారు.

సమగ్రశిక్ష, శ్రీకాకుళం

టెంటరు ప్రకటన

రేఖా సంఖ్య: 200551/హెచ్.యస్.యస్/శ్రీకాకుళం/2023 **జిల్లా ప్రాజెక్టు కార్యాలయం, శ్రీకాకుళం.**

విషయం:– శ్రీకాకుళం జిల్లాలో గల 25 కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలకు మరియు 13 మోడల్ స్కూల్స్‌కు దిగువ తెలిపిన సరుకులు సరఫరా చేయుట కొరకు.
సరఫరా చేయవలసిన వస్తువులు: కిరాణా సరుకులు, కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు, చికెన్ మరియు పాలు
టెండర్ అప్లికేషన్ విలువ: కూరగాయలు పండ్లు కొరకు 2,000/–, పాలు గ్రుడ్లు కోడిమాంసం కొరకు 2,000/, కిరాణా సరుకులకు 2,000/–(నాన్ రీఫండబుల్) డిడి తీయవలసిన పేరు: జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, సమగ్ర శిక్ష, శ్రీకాకుళం వారి పెరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కిల్లిపాలెం బ్రాంచ్
టెండర్ వేయుటకు సెక్యూరిటీ డిపాజిట్: కూరగాయలు పండ్లు కొరకు 1,00,000/–, పాలు గ్రుడ్లు కోడిమాంసం కొరకు 1,00,000/–, కిరాణా సరుకులకు 2,00,000/– ఈ.ఎం.డి/సెక్యూరిటీ డిపాజిట్ డి.డి. ను జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, సమగ్ర శిక్ష, శ్రీకాకుళం వారి పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కిల్లిపాలెం బ్రాంచ్
టెండర్ ఫారం సమర్పించవలసిన తేదీ : 09-12-2024 నుండి 17-12-2024 ది వరకు. (కార్యాలయపు పని వేళలు ఉ,, 10.00 గం నుండి సాయంత్రం: 5 గం ల వరకు)
టెండర్ ఫారం కొరకు జిల్లా ప్రాజెక్టు కార్యాలయం, శ్రీకాకుళం నందు తేదీ: 09-12.2024 నుండి లభించును. పూర్తి వివరాల కొరకు జిల్లా ప్రాజెక్టు కార్యాలయం, సమగ్ర శిక్ష, శ్రీకాకుళం లో సంప్రందించగలరు.

జిల్లా విద్యాశాఖ అధికారి మరియు డిపిసి,
సమగ్రశిక్ష, శ్రీకాకుళం.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT SRIKAKULAM
SOP. 11/2024

Between
1. Simhadri Saikrishna, S/o. Simhadri Lakshmana Murthy, Aged about 45 years, R/o. Door No. 4-37, Main Road, Mukthampalem, Ippili post, Srikakulam Mandal & District, Aadhaar No. 392275852495.
2. Simhadri Vimala, W/o. Kinthali Seetharaju, D/o. Simhadri Lakshmana Murthy, aged about 51 years, housewife, R/o. Plot No.5, Door No.6-56, Satyanagar colony, Srikakulam mandal and district - 532005, Aadhaar No.297637327486.
3. Simhadri Neeraja, W/o. Korada Rajeev Kumar, D/o. Simhadri Lakshmana Murthy, aged about 49 years, R/o. Door No. 132, 230, beside Sai Residency, Kattera street, (North), Srikakulam town and district, -532001, Aadhaar No.590290608888.
4. Simhadri Hemalatha, D/o. Simhadri Lakshmana Murthy, aged about 44 years, R/o. Flat No.B 1804, Brigade Exotica, Avalahalli, VTC: Avalahalli, PO: Virgonagar, Bengaluru district, Karnataka state, -560049, Aadhaar No.256887731061 ... Petitioners
And :-
The Managing Director, Airtel Payments Bank, at New Delhi ....Respondent

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్ లో పిటిషనర్స్ సక్షషన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్ లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥ 17-12-2024 ఉ॥ 10: 30 ని॥ లకు** పైన తెలిపిన కోర్టు యందు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

గుడ్ల సుధాకర్ రావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్:9866655420.

పాఠశాలల అభివృద్ధికి ప్రజల సాకారం

ఆమదాలవలస : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పలాస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రజా భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన విధానంతో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యను సరళతరం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహకారం అందించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇదే వేదికపై డ్రగ్స్ రహిత రాష్ట్ర మహా సంకల్ప పోస్టర్‌ను ఎమ్మెల్యే రవికుమార్ ఆవిష్కరించి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సత్య నారా యణ, ఎస్ఐ కె.వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, ఎంపిడిఒ ఆర్.వెంకటరావు, తహశీల్దార్ పి. రాంబాబు, అన్ని శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని శ్రీకాకుళం బాలికల, బాలుర హైస్కూల్, డగ్లస్ స్కూల్, గార, సింగుపురం జెడ్‌పి హైస్కూళ్లలో బడి వైపు ఒక అడుగు, ఉపాధ్యాయుల, తల్లిదండ్రులతో కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సానావీధిలో...

సమాజ అభివృద్ధితోనే వ్యవస్థలు బలోపేతంగా మారుతాయని లైన్స్ ఇంటర్నేషనల్ 316 ఎ వ్యవస్థాపకులు, విద్యా కమిటీ చైర్మన్ హారిక ప్రసాద్, ప్రత్యేక అధికారి శివశంకర్ అన్నారు. నగరంలోని సానావీధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడి వైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట్లు అనే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో హారిక ప్రసాద్‌తో పాటు లైన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి అధ్యక్షులు వావిలపల్లి జగన్నాథ నాయుడు, ప్రిన్సిపాల్ వేదవతి, వార్డు ఇన్‌ఛార్జి బుర్రి మధు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపాడు గురుకులంలో

ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఆత్మీయ సమావేశం పెద్దపాడు గురుకులంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రేణుక, డివిఇఒ తవిటినాయుడు, ప్రిన్సిపాల్ రంగమణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కస్తూరిబా స్కూల్లో ...

విద్య వ్యవస్థ బలోపేతం కావాలని ఎమ్మెల్యే సతీమణి గొండు స్వాతి శంకర్ అన్నారు. నగరంలోని హయాతి నగరం కస్తూరిబా బాలికల వసతిగృహం, కిష్టప్పపేటలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడివైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట్లు అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

పలాస: విద్యార్థుల చేతిలోనే వారి భవిష్యత్ ఉన్నతంగా మార్చుకునే అవకాశం ఉందని ఎమ్మెల్యే గౌతు శిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఆర్‌డిఒ వెంటటేష్, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు, ఎంపిడిఒ ఎన్.వసంతకుమార్, ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, సత్యం, హెచ్‌ఎం చిన్నం నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, స్కూల్ కమిటీ చైర్మన్ జి.రాధ పాల్గొన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్లాలో రంగవల్లికలు, టగ్ అఫ్ వార్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన విద్యా సంబంధిత సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్. బాలాశంకరం, దువ్వాడ సంతోష్, ప్రత్యేక అధికారి ఎల్.రామారావు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పలాసలోని మహాత్మ జ్యోతిబాపూలేలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కాశీబుగ్గ సిఐ డి.మోహనరావు, టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు దాశరథి, పెదంచల పాఠశాలలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, వైస్ ఎంపిపి తలగాన శ్రీరాములు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : మండలంలోని కొండములగాం ఆదర్శ పాఠశాల, మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు. మండలంలో ఉన్న 81 ప్రాథమిక పాఠశాలలు, 16 ఉన్నత పాఠశాలలు, 9 ఉన్నత పాఠశాలలు, కెజిబివి పాఠశాలల్లో మెగా పిటిఎంలు నిర్వహించారు. సమావేశంలో ఎంఇఒ అజ్జడ త్రినాథరావు, సిఐ అవతారం, ఎస్ఐ చిరంజీవి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్, పాఠశాల హెచ్‌ఎం బి.రమణయ్య, ఉపాధ్యాయులు రాజశేఖర్, శేషగిరిరావు, మంజుల, గోపి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లావేరు: మండల కేంద్రమైన లావేరు జెడ్‌పి పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 85 ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజు, టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎంఇఒ మురళీకృష్ణ, హెచ్‌ఎం జగన్నాథరావు, పాఠశాల చైర్మన్ లంకలపల్లి రాంబాబు, ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, ఎంపిడిఒ వెంకటరాజ్, తహశీల్దార్ జోగారావు, జెఆర్‌పురం సిఐ ఎం అవతారం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమరాపు శ్రీనివాసరావు, ఎంపిటిసి రమేష్, టిడిపి అధ్యక్షులు కుమరాపు రవి, ఎంఇఒ అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి.రామకృష్ణ, తహశీల్దార్ ఎం.శ్రీకాంత్, నాయకులు బురాడ వెంకటరమణ, కూనిబిల్లి కూర్మారావు, మక్క నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: మండలంలోని కేశవరావుపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం హెచ్‌ఎం సాయిరాం అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అన్నేపు లక్ష్మీనారాయణ, స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయశాఖ అధికారి సురేష్, మాజీ సర్పంచ్ పొందూరు భీమారావు, ఎస్ఐ సందీప్ కుమార్, ఎంపిటిసి సూర జగదీశ్వరరావు, పైడి నర్సింగరావు, కూటమి నాయకులు తమ్మినేని శ్రీనివాసరావు, పొందూరు ఉమా మహేశ్వరరావు, సింహాచలం, పూజారి రామారావు మాస్టారు, బొడ్డేపల్లి. వెంకటరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పొందూరు: మండలం లోలుగు కెజిబివి పాఠశాలలో ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. మండలం తోలాపి పాఠశాలలో విద్యార్థులు పల్లెవాతావరణం తలపించే నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోను మెగాపేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు.

సోంపేట : సోంపేట మోడల్ పాఠశాలలో మెగా పేరెంట్స్ డేలో సిఐ మంగరాజు, రాజాం కెజిబివి ప్రిన్సిపాల్ కాంతమ్మ, రెయ్యి కోదండకృష్ణ, సూరాడ చంద్రమోహన్, పలాసపురం ఉన్నత పాఠశాలలో జెడ్‌పిటిసి తడక యశోద, మామిడిపల్లిలో హెచ్‌ఎంఆర్ అనంతరావు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ సందడి వాతావరణం మధ్య నిర్వహించారు.

పోలాకి : పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిమచిన మెగా పేరెంట్స్ డేలో కళింగ కార్పోరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, టిడిపి మండల అధ్యక్షులు ఎం.వెంకట అప్పలనాయుడు, లుకలాపు రాంబాబు, బైరి భాస్కరరావు, సర్పంచ్ మజ్జి రమణమ్మ, ప్రతినిధి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు ఆర్.లక్ష్మి, ఎపి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ పాల్గొన్నారు.

కవిటి: కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో తహశీల్దార్ మురళీమోహన్, ఎంఇఒ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.

నందిగాం : నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై.హరిబాబు ఆధ్వర్యాన నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో మండల ప్రత్యేకాధికారి గోపీబాల, టిడిపి మండల అధ్యక్షులు పి.అజయ్ కుమార్, మండల పార్టీ నాయకులు ఎం.బాలకృష్ణ, కె.ప్రనసాదరావు, పెద్దతామరపల్లిలో ప్రధానోపాధ్యాయులు గున్నయ్య, ఉపాధ్యాయుల శంకరరావు, కుమారి, దేవలభద్రలో ఉపాధ్యాయులు ఎస్.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న హరికాప్రసాద్

లావేరు : ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో తహశీల్దార్ ఎన్.వెంకటరావు, ఎంపిడిఒ కె.రామారావు, కమిషనర్ రమేష్, ఎంఇఒ కె.అప్పారావులు పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ కె. జగన్మోహనరావు పేరెంట్స్ డే నిర్వహణ తీరును పరిశీలించారు.

కొత్తూరు : విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సిఐ ప్రసాదరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంఇఒలు సిహెచ్.గోవిందరావు, ఎన్.శ్రీనివాస్, హెచ్‌ఎంలు ఎ. గోవింద రావు, డి.ఎల్.నరసింహం, సువ్వారి నిర్మల, జి. తిరుమలరావు, బి.వెంకటరావు, జి.ఈశ్వరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని నగరంపల్లి జిల్లా పరిషత్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో టిడిపి నాయకులు దువ్వాడ వెంకట్ కుమార్ చౌదరి పాల్గొన్నారు. అలాగే మండలంలోని పొల్లాడ, గోవిందపురం, అమలపాడు. పాతటెక్కలి, దేవునల్తాడ, ఉద్దానం, రామకృష్ణాపురం, హుకుంపేట, అక్కుపల్లి, మంచి నీళ్లపేట, నువ్వలరేవు పాఠశాలల్లో పేరెంట్స్ డే నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ రమేష్ నాయుడు, సర్పంచ్ ప్రతినిధి దువ్వాడ మధుకేశ్వరరావు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత ఉండాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

విద్యార్థులు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ఉండాలని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆచార్య బాలాజీ అన్నారు. శనివారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీక్షిత్ భారత్ క్విజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వీక్షిత్ భారత్ అన్ని పోటీల్లో చురుగ్గా పాల్గొని భావి భారత అభివృద్ధిలో భాగం కావాలని, మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించు కోవాలని కోరారు. కార్యక్రమంలో డీన్ మోహన్ కృష్ణ చౌదరి, ఎఒ ముని రామకృష్ణ, డీన్ వెల్ఫేర్ గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి. సింహాచలం, డాక్టర్ జి.ఈశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ రాకోటి శ్రీనివాసరావు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పూర్వ వైభవానికి కృషి

ప్రజాశక్తి- కవిటి

జిల్లాలో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్ కుమార్ తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కిరణ్ కుమార్ ఎన్నికైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం కవిటికొత్తూరులో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పదవి తనకు బాధ్యత పెంచిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ జిల్లా నాయకుడు సర్వేశ్వరరావు, ఎలమంచి కృష్ణారావు, అలీంఖాన్ పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న రాజశేఖర్

ఉద్దానం యువకునికి పిహెచ్‌డి

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూండి ఉద్దాన ప్రాంతం రెయ్యిపాడుకు చెందిన యువకుడు కోనారి రాజశేఖర్‌కు యూనివర్సిటీ అధికారులు పిహెచ్‌డి డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఇటీవల విజయవాడ కెఎల్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ శనివారం మాట్లాడుతూ డాక్టర్లు గిరిజాశ్రావణి, శ్రీనివాస్ మార్గదర్శనంలో డిజైన్ అండ్ అనాలసిస్ ఆఫ్ వేరియస్ ఆర్ఎఫ్ మెమే స్విచెస్ విభాగంలో ఫ్రీక్వెన్సీ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. రాజశేఖర్‌కు మాజీ ఎంపీపీ మద్దిల చినయ్య, ప్రభుత్వ వైద్యాధికారి మద్దిల సంపతరావు అభినందనలు తెలిపారు.

ముగిసిన శిక్షణ

ఆమదాలవలస: పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మత్స్యశాఖ విస్తరణాధికారులకు క్షేత్రస్థాయిలో ఇచ్చిన ఐదు రోజుల శిక్షణ ముగిసింది. జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ సౌజన్యంతో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. చేపలు, రొయ్యల్లో వ్యాధి నిర్ధారణ, యాజమాన్య పద్ధతులపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి.వి. శ్రీనివాసరావు, మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ, సహాయ సంచాలకులు వై.సత్యనారాయణ, కెవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

తిలక్ పరామర్శ

టెక్కలి రూరల్: ఎంపిపి ఆట్ల సరోజినమ్మ కుమార్తె స్వర్ణకుమారి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ శనివారం పరామర్శించారు. స్వర్ణకుమారి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు నందిగాం ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, కురమాన బాలకృష్ణారావు, ఆట్ల రాహుల్, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, నరసింగుపల్లి సర్పంచ్ జయమోహన్, నందిగాం సర్పంచ్ జడ్యాడ జయరాం ఉన్నారు.

రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఎంటిఎస్‌ను అమలు చేయాలి

పొందూరు: విద్యార్థినుల ఉన్నతికి అహర్నిశలు కష్ట పడుతున్న కెజిబివి ఉపాధ్యాయులకు కనీసం మినిమం టైంస్కేల్ (ఎంటిఎస్) అమలు చేయాలని శనివారం మండలంలోని లోలుగు కెజిబివి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వచ్చి ఉంటే కెజిబివి ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలై ఉండేదన్నారు, ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతానని హామీ ఇచ్చారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టిన రోజు

ప్రజాశక్తి- పోలాకి

బడుగు బలహీనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ... సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. టిటిడి కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్‌ను కట్ చేసి అందరికీ పంచారు. అలాగే నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల్లో టిడిపి నాయకులు కేక్‌లు కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎం.వెంకట అప్పలనాయుడు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, లుకలాపు రాంబాబు, బైరి భాస్కరరావు, చంద్రశేఖర్, జామి వెంకటరావు పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర హైకోర్టు రిటైర్డు జడ్జి సీతారామమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ స్వాగతించారు. స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం వారిని అనివేటి మండపంలో ఆలయ సూపరింటిండెంట్ కనకరాజు శేష వస్త్రాన్ని కప్పి చిత్రపటాన్ని అందజేశారు. వారితో పాటు జిల్లా న్యాయస్థానం సిబ్బంది, వన్‌టౌన్ పోలీసులు ఉన్నారు.

కంపోస్టు తయారీపై అవగాహన

శ్రీకాకుళం అర్బన్ : స్వచ్ఛ సర్వేక్షన్- 2024 కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్తను ఇంట్లోనే ఎరువు తయారు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నగరంలోని కంపోస్టు కాలనీలో హోం కంపోస్టు తయారీకి అవసరమైన డస్టబిన్‌లను అందజేశారు. మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మీ రాజ్యం, అసిస్టెంట్ ఇంజనీర్ సృజన, మహిళా సంఘాల అధ్యక్షులు వైశ్యరాజు వెంకటలక్ష్మి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు సందర్శన

కంచిలి: మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాల గురించి తెలుసుకునేందుకు ఎపిఎం ఎస్.ప్రసాదరావు శనివారం మండలంలోని ఎమ్మెస్ పల్లి గ్రామీణ వికాస్ బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా సంఘాలకు అందిస్తున్న మహిళా లెటర్ రుణాలు, పిఎం ఎఫ్ఎంఇ, ముద్ర, బ్యాంకు లింకేజీ ఇతర రుణాలను గురించి అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా రుణాల చెల్లిస్తున్నారా? లేదా? ఇతర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు సిసి రాణి, విఒఎలు ఉన్నారు.

మంత్రిని కలిసిన డిఎస్‌పి

కోటబొమ్మాళి: వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును టెక్కలి డిఎస్‌పి డి.ఎస్.ఆర్. విఎస్.ఎన్.ఆర్.మూర్తి నిమ్మాడ మంత్రి కార్యాలయంలో శనివారం కలిశారు. శుక్రవారం డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం మంత్రి ప్రజాదర్బారు నిర్వహించి కార్యకర్తలు, నేతల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

ఆర్మీ కాలింగ్ నిర్వాహకుడు అరెస్టు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్మీలో ఉద్యోగం సాధించడం కోసం తన సంస్థ అయిన ఇండియన్ ఆర్మీకాలింగ్‌లో చేరిన మైనర్ విద్యార్థిని గదిలో బంధించి యుఎస్‌బి కేబుల్‌తో కొట్టి చిత్రహింసలకు గురి చేసిన కేసులో ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవస్థాపకుడు బసవ వెంకట రమణను అరెస్టు చేసినట్టు డిఎస్‌పి సిహెచ్ వివేకానంద తెలిపారు. శనివారం నగరంలోని సబ్‌డివిజనల్ పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిందితుడు రమణను హాజరు పరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాతో పాటు వివిధ చానళ్ళ, పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా సిఐ పైడపు నాయుడు ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేసినట్టు వివరించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న బాధిత విద్యార్థిని విచారించిన పోలీసులు అతని వాంగ్మూలాన్ని రికార్డు చేసిన తర్వాత రమణను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ట్రోల్ అవుతున్న వీడియో 2023 డిసెంబరు 28 నాటిదని, ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వెళ్లిన విద్యార్థుల్లో కొందరు దొంగతనం చేశారన్న ఫిర్యాదు రావడంతో రమణ వారిని గదిలో బంధించి కేబుల్ వైర్‌తో కొట్టినట్టు వివరించారు. మైనర్ బాలుడిపై ఆవిధంగా హింసకు పాల్పడినట్టు లభించిన వీడియో ఆధారంగా అతనిపై జువైనల్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. దీనికి తోడు ఈ విషయాలు బయటకు చెప్పినట్టయితే సర్టిఫికెట్లు ఇవ్వనని బెదిరించడంతో విదార్థులంతా మౌనంగా ఉండి పోయారని వివరించారు. ఈనెల 6న వీడియో వైరల్ కావడంతో ఆలస్యంగా తన కొడుకు దుస్థితిని గమనించి శ్రీకాకుళం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయనపై ఐపిసి సెక్షన్ 75 జువైనల్ జస్టిస్ యాక్టు, క్రిమినల్ 281, 342, 324, 231 పిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రమణను అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ ఘటనలో వీడియో ఎలా బయటకు వచ్చిందన్న అంశంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడ్ని కోర్టులో హాజరుపరచి జ్యూడీ షియల్ రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్‌పి వెల్లడించారు. సమావేశంలో సిఐ పైడపునాయుడు, ఎస్ఐ హరికృష్ణలు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి వివేకానంద

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

బాలనాగమ్మ లేని లోటు పూడ్చలేనిది

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ఆదివాసీ హక్కుల కోసం మొగిలిపాటి బాలనాగమ్మ అనేక పోరాటాలు చేశారని సిపిఎం నాయకులు పోలాకి ప్రసాదరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. అమ్మన్నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్యలు అన్నారు. మండలంలోని పెద్దమడిలో సిపిఎం ఆధ్వర్యాన బాలనాగమ్మ సంతాప సభ శనివారం నిర్వహించారు. ముందుగా బాలనాగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చేసిన పోరాటాల్లో కీలకపాత్ర వహించారని అన్నారు. బాలనాగమ్మ నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా గిరిజన హక్కులు కోసం పోరాడారని గుర్తు చేశారు. నిరంతరం సీతంపేట ఐటిడిఎ అధికారుల దృష్టిలో గిరిజన సమస్యలు తెలియజేసి, గిరిజనుల, గిరిజన గ్రామాలు సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. మహిళలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారానికి, మహిళల హక్కులు కోసం పోరాటం చేశారన్నారు. సారాకు వ్యతిరేక పోరాటంలో ముందున్నారని పేర్కొన్నారు. పెద్దలక్ష్మీపురం, బాణాపురం, కుడ్డబ భూపోరాటాల్లో పాల్గొని పేదలకు భూములు, భూపట్టాలు వచ్చేలా పోరాటం చేశారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని ఉద్యమాలు నిర్మించి పోరాడారని అన్నారు. సంతాప సభలో బాలనాగమ్మ కుటుంబ సభ్యులు ఎం.కృష్ణవేణి, వినోద్, శశివర్ణ, భాస్కరరావు పాల్గొన్నారు.

శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మహిళల శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.రజని అన్నారు. శనివారం ప్రభుత్వ మహిళా కళాశాలల సమావేశ మందిరంలో మహిళా కళాశాల పూర్వ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రాచీన కాలంలోనే తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకున్నారని వారిని నేటి స్త్రీలు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ మహిళల శక్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు అవసరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగాతో పాటు ఇతర సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏవియేషన్ సంస్థ ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఐదుగురు కళాశాల విద్యార్థినిలు విజేతలుగా నిలిచి ఢిల్లీకి వెళ్లి సర్టిఫికెట్ అందుకున్నారన్నారు. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మార్ జ్యోతి ఫ్రెడరిక్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత, డిసిటిఒ గోలివి రాణి మోహన్, డాక్టర్ వి.పద్మ, డాక్టర్ పి.సురేఖ, యు.ప్రతిష్ఠ, ఫ్యామిలీ లవర్స్ సొసైటీ సభ్యులు కె.చంద్రకళ, టి.సుధారాణి, బి. చంద్రావతి, డాక్టర్ లక్ష్మీ ప్రకాష్, సిహెచ్ మహాలక్ష్మి, డా.టి.స్వర్ణలత, వై.ప్రశాంతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విసి రజని

వ్యాసరచన పోటీలకు స్పందన

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఇచ్ఛాపురం: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్, స్వర్ణభారతి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మానవ హక్కులు వాటి పరిరక్షణ-యువత మాదకద్రవ్య దుర్వినియోగం, పరిణామాలు-సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇచ్ఛాపురం నియోజకవర్గ అభివృద్ధిపై వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు. నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గ ప్రెసిడెంట్ డి.కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పోటీలకు స్పందన లభించింది. ఈ పోటీలో అరుణ్ కుమార్ బెహరా, ఆర్.రాజు (ప్రభుత్వ జూనియర్ కళాశాల), బి.జమున, కె.రేణుక, స్వీటీ పండా (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల), సిహెచ్.హాసిని, కె.కుసుమ, నమిత గజపతి (స్వర్ణభారతి జూనియర్ కళాశాల), దేవీబెహరా, నికిత సహని (భారతి డిగ్రీ కళాశాల) విజేతలు నిలిచారు. ఈ నెల 10న పపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కె.సి.పూరి, తులసీరావు, స్వర్ణభారతి చైర్మన్ తులసీదాస్, ప్రభుత్వ బాలురు, బాలికల కళాశాలల ప్రిన్సిపాళు జె.సదయ్య, బి.శంకరరావు ఉపాధ్యాయులు రజనీకుమారి, నారాయణరావు, బాపూజీ, సందీప్ పాల్గొన్నారు.

బెల్లం ఊటలు ధ్వంసం

మెళియాపుట్టి: మండలంలో ఎగువబగడలో నాటు సారా స్థావరాలపై శనివారం దాడులు నిర్వహించామని టెక్కలి ఎక్సైజ్ సిఐ మీరా సాహెబ్ తెలిపారు. ఈ దాడుల్లో 1500 లీటర్ల పులిసిన బెల్లం ఊటలను ధ్వంసం చేశామన్నారు. కార్యక్రమంలో టెక్కలి, కోట బొమ్మాళి, నరసన్నపేట ఎస్ఐలు ,సత్య నారాయణ మూర్తి, గురుమూర్తి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సోంపేట : మండలంలో పట్టులోగాంలో నిర్వహించిన దాడుల్లో 800 లీటర్ల పులియపెట్టిన బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కె.బేబి తెలిపారు. ఈ దాడుల్లో సోంపేట, పలాస ఎక్సైజ్ సిబ్బంది, టాన్స్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. నాటు సారా అరికట్ట ఎందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నాటుసారాపై అవగాహన

పాతపట్నం: నాటుసారా తయారీ చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ కోట కృష్ణారావు హెచ్చరించారు. మండలంలోని బొన్నిలో నాటుసారీ తయారీ, వినియోగంపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసినా, అమ్మినా రెండేళ్లు జైలు, జరిమానా విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్‌ఒ కృష్ణవేణి పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి

టెక్కలి : పలాస మండలం నీలావతిలో ఇటీవల మృతి చెందిన గొర్రెలు, మేకలు కాపలాదారులకు నష్టపరిహారం చెల్లించాలని గొర్రలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన సాంబమూర్తి ఒక ప్రకటనలో కోరారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన యాదవులు పెట్టుబడి గొర్రెలు పెంపకంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. గొర్రెల మృతితో ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

ఎంఆర్‌పికే మద్యం విక్రయాలు

ఇచ్ఛాపురం : ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కన్నా అధికంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ పి.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. వారం రోజులుగా ఇచ్ఛాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా దాడులు చేపట్టి అరు కేసులు నమోదు చేసి ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. నిందితుల నుంచి ఒడిశా మద్యం 36 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పాత కేసులో నిందితులను తొమ్మిది మందిని ఆయా మండలాలు తహశీల్దార్ల వద్ద బైండోవర్‌కు ప్రతిపాదనలు పంపించామన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలో కెనైన్ జాగిలం సహాయంతో నిషేధిత మంతు పదార్థాలైన గంజాయి వంటి వాటివి కనిపెట్టేందుకు డాగ్ స్కాడ్, పోలీస్ సిబ్బంది శనివారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అన్ని వ్యాపార సంస్థల్లో, వాహనాలను తనిఖీ చేశారు. సాయంత్రం వరకు ఎటువంటి మత్తుపదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు.

చిన్నారి కుటుంబానికి చేయూత

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని తురాయిచెట్టు వీధికి చెందిన అల్లిపిల్లి సత్యవతి గతకొంత కాలంగా అనారోగ్యానికి గురై మంచానికి పరిమితమైంది. నోటిమాట రాక, నడవ లేక అవస్థలు పడుతున్న ఆమె పరిస్థితిని తెలుసుకున్న నగరానికి చెందిన నల్లా గౌతమీ కుమార్తె సాయి అక్షర, సాయి కీర్తన్‌ల జన్మదినాన్ని పురష్కరించుకుని నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ప్రతినిధి నంది ఉమా శంకర్, శివతేజ, బొట్టా సాయి, పొడుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ

ఇచ్ఛాపురం: ఎయిడ్స్‌పై అవగాహన కల్పించుకోవాలని డాక్టర్ దేవందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసిటిసి ఆధ్వర్యాన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. కౌన్సిలర్ బి.రాజశేఖర్, ప్రసాద్, రవి, చంద్రకళ పాల్గొన్నారు.